# భారతదేశ ప్రధాన సముద్ర ఆవరణ వ్యవస్థలు-సవాళ్ళు

## Episode-40

(Major Marine Ecosystems of India And Challenges)

నిద్రకు సిద్దమైన కూతురికి ఒక తల్లి కధ చెబుతోంది. కధలో ఒక రాజ్యాన్ని ఇద్దరు రాజులు పాలిస్తారు. దయానంద్ ఒక ధర్మ బద్ధమైన రాజ కుమారుడు. రాజీవ్ ఒక సోమరి రాకుమారుడు. రాజ్యాన్ని తాను పరిపాలించవచ్చని ఆశించిన రాజీవ్, దయానంద్ ను ఒక చేపగా మారుస్తాడు. చేపగా మారిన దయానంద్ భారతదేశ తీరమంతా ఈది మరో రాజ్యానికి చెందిన మంత్రం శక్తులు గల రాణిని కలుస్తాడు. ఆవిడ అతన్ని తిరిగి మామూలు వ్యక్తిగా చేస్తుంది. అతడు తిరిగి వచ్చి తన తమ్ముడిని ఓడిస్తాడు. రాజు రాజ్యాన్ని పరిపాలించే తీరు, చేపగా అతడు చేసిన సాహసాలు నేపథ్యంగా భారతదేశ ప్రధాన సముద్ర ఆవరణ వ్యవస్థల గూర్చి వివరించబడుతుంది.

పాత్రలు సంక్షిప్తంగా

రేణుక : ( రే ) యుక్త వయస్కురాలైన అమ్మాయి

రేణుక తల్లి : ( రే.త )

రాజీవ్ : ( రా ) సోమరి రాజకుమారుడు

సరోజ : ( స ) రాజీవ్ భార్య

దయానంద్ ( ద ) ధర్మబద్ధమైన రాజకుమారుడు

చేపలు పట్టువాడు .

రాణి

| | |
|---|---|
| రేణుక | ( దీర్ఘాలు తీస్తున్న అరుపు ) అమ్మా...నాకు నిద్ర రావడం లేదు. |
| రేణుక తల్లి | ( అలసటతో ) ఏం సమస్య రేణుకా ? నిద్రపో |
| రేణుక | అమ్మా నువ్వు నాకో కథ చెప్పొచ్చుగా ? ప్లీజ్. కథ వింటే తప్పక నిద్రొస్తుంది. |
| రేణుక తల్లి | కథ విన్నాక...తప్పకుండా నిదురపోతానని మాటియ్యి |
| రేణుక | సరే. |
| రేణుక తల్లి | ( నవ్వుతూ ) మంచిది. అలాగే. చేపగా మారి...ఆ తరువాత...తిరిగి రాజైన కథ నీకు చెబుతా. |
| రేణుక | రాజు చేపగా ఎలా మారాడు ? |
| రేణుక తల్లి | మొదట కథ విను. |
| రేణుక | ( వెంటనే ) ఓ.కే. సారీ.....సారీ....నాకు కథ చెప్పు. |
| రేణుక తల్లి | ఒకానొక కాలంలో.....భారతదేశ తీరంలో ఒక రాజ్యం ఉండేది. |
| రేణుక | ( అడ్డు పడుతూ ) ఏ తీరం అమ్మా ? |
| రేణుక తల్లి | ( తికమక పడి ) ఒహ్ ? నువ్వేమంటున్నావ్ ? |
| రేణుక | అమ్మా....భారతదేశాని రెండు తీరాలు ఉన్నాయి. ఒకటి బంగాళాఖాతం లో మరొకటి అరేబియా సముద్రం లో. ఆ రెండింటి లో ఏది ? |
| రేణుక తల్లి | నాకు ఖచ్చితంగా తెలియదు డార్లింగ్ |
| రేణుక | నాకు చెప్పు . భారత దేశ తీరం చాలా పొడవైనది. అది సుమారు 7500 కిలోమీటర్ల పొడవుంది. నువ్వు కేవలం తీరం అంటే తొమ్మిది రాష్ట్రాల్లోని ఏ తీరమైనా కావచ్చు. అందుకే అదే తీరమో చెప్పు. |
| రేణుక తల్లి | ఓ.కే. ఏ రాష్ట్రం పొడవైన తీర ప్రాంతం కలిగి ఉంది ? |
| రేణుక | హుమ్. గుజరాత్ |

| | |
|---|---|
| రేణుక తల్లి | ఓ.కే. ఆ రాష్ట్ర తీరమే. ఇక నాకు అడ్డు పడకు. ఆ రాజ్యం యొక్క రాజు, రాణి కి ఇద్దరు కొడుకులున్నారు. రాజు వయసు మీరుతున్నందున ఇద్దరు కొడుకులు రాజ్యాన్ని చూసుకొనే వారు. ఈ రాజ్యానికి సముద్రం ఎంతో ముఖ్యమైనది. ఇప్పటికీ భారతదేశానికి చెందిన మూడింట ఒక వంతు ప్రజలు, తీర ప్రాంతాల పై ఆధారపడి ఉన్నారు. వెనకటికి ఎలా ఉండేదో ఊహించుకో . |
| రేణుక | కాని ఇంత మంది ప్రజలు తీరాల పై ఆధారపడి ఎలా ఉంటారు ? |
| రేణుక తల్లి | ( ఓహ్ ! విరామం ) చాలా కారణాల వల్ల. ఒక్కోసారి సాగుకు అనువైన, శ్రేష్టమైన భూమి తీరం వెంట ఉండవచ్చు. పూర్వకాలంలో రేవుల ద్వారా సాగే వాణిజ్యం, ప్రయాణ అవసరాల రీత్యా..పట్టణాలను తీరానికి దగ్గరలో నిర్మించేవారు. ఈ రోజుల్లో ఎక్కువ మంది ప్రజలు ఓడల ద్వారా ప్రయాణాలు చేయడం లేదనుకో. కాని దేశాల మధ్య వర్తకం కొనసాగడానికి రేవులు ఇప్పటికీ ముఖ్యమైనవే. |
| రేణుక | మరి పట్టణాలో ? |
| రేణుక తల్లి | ఆ పట్టణాలు నేడు చాలా పెద్దవై పోయాయి. అనేక పరిశ్రమలు, వ్యాపారాలు అక్కడే కేంద్రీకృతమై ఉన్నాయి. ఉపాధి కొరకు ఎందరో ప్రజలు...పట్టణాలకు ప్రయాణిస్తారు. దానితో అది మరింత పెద్దవైపోయాయి. |
| రేణుక | రాజు కొడుకులు ఏం పని చేసేవారు ? |
| రేణుక తల్లి | మంచిది. ఇద్దరి కొడుకుల కోసమై రాజ్యం రెండు భాగాలుగా విభజించబడింది. వారి భూములు ఫలవంతంగా ఉండేట్లు, అభివృద్ధి లోకి వచ్చి, ప్రజలు సుఖంగా ఉండేట్లు చూడాలని షరతు. మొదటి రాకుమారుడు సోమరి. రాజ్యంలో ఏం జరుగుతున్నదీ పట్టించుకునే వాడు కాదు. |
| రాజీవ్ | ( ఆవులిస్తూ ) చేయాల్సిన పనుల పట్టికలో ఆ తరువాత ఏంటి ? |

మంత్రి మత్స్య పరిశ్రమలో తేవాల్సిన కొన్ని పెద్ద మార్పుల గూర్చి మనం చర్చించాల్సి ఉంది రాజా. ఇప్పటికీ,ఈ వృత్తిలో ఎందరో ప్రజలున్నారు. మత్స్య కారులైన స్త్రీ, పురుషుల వల్ల అంతా గందరగోళంగా ఉంది. ప్రతి ఒక్కరూ ఎన్నోకొన్ని చేపలు పడతారు. పెరుగుదల కొరవ ఉంది.

రాజీవ్ అయితే దానికి మనమేం చేయగలం ?

మంత్రి నా పరిష్కారం ఏంతో సులువైనది. ఎవరో నావంటి వారిని మొత్తం పరిశ్రమకు ఇంచార్జ్ ను చెయ్యండి. అప్పుడు నేను వారికి సరైన సూచనలు, సలహాలు ఇచ్చి సమర్ధవంతంగా నిర్వహిస్తూ, బాగా లాభాలు సంపాదించవచ్చు. మత్స్య కారులంతా నాకోసం పనిచేయవచ్చు. నేనూ వారి బాగోగులు చూస్తాను. తద్వారా దేశం మొత్తం లాభపడుతుంది.

రాజీవ్ మంచిది. మంచిది...మంత్రివర్యా, నువ్వేం చెయ్యాలనుకుంటే అది చేయి. అంతేనా ? నా వినోదం కోసం ఒక క్రికెట్ మ్యాచ్ నిర్వహించనున్నారు. నేను ఆలస్యంగా వెళ్ళదలచుకోలేదు.

రేణుక ఆ మంత్రి....ఎంతో అనుమానాస్పదంగా మాట్లాడుతున్నాడు.

రేణుక తల్లి అవును నాకూ అలాగే అనిపిస్తోంది.

రేణుక అతడేమైనా చెరువు చేయ్యబోతున్నాడా ?

రేణుక తల్లి కావచ్చు. అయితే ఈ కథ ఆ విషయం గూర్చి కాదు. రాజు ఇంకో కొడుకు విషయం  మరోలా ఉంది. అతడి రాజ్యం న్యాయబద్దంగా నడుస్తోంది.

మంత్రి రాకుమారా ప్రస్తుతం వ్యర్ధ్యాలను వదిలించుకునే తీరు చాలా సంక్లిష్ట మౌతోంది. ఎందరో వ్యాపారులు, వాణిజ్యం చేసేవారు, వ్యర్ధాలన్నిటినీ నదిలో వేసి, అక్కడి నుండి సముద్రం లోకి వెళ్ళేట్లు చేద్దామంటున్నారు. మనం వారి మాటలు వినడం మంచిదనిపిస్తోంది.

దయానంద్ మంత్రి వర్యా..వ్యర్థాలను తొలగించే పని నేను సులభతరం చేస్తా కాని...వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో వేయనీయవద్దు. ఒక దేశంగా మనం సముద్రం పై ఎంతగానో ఆధారపడి ఉన్నాం. దాన్ని ఓ డంపింగ్ గ్రౌండ్ చేయడానికి ఎత్తి పరిస్థితుల్లోనూ అనుమతించను.

రేణుక మొదటి రాజకుమారుడి కన్నా ఇతడు ఎక్కువ బుద్ధి కుశలత గలవాడిగా అనిపిస్తోంది.

రేణుక తల్లి అవును.అతడు బుద్ధి కుశలత గలవాడే కదా ?

రేణుక అతడికి నా జేజేలు.

రేణుక తల్లి మంచిది. ఆ దేశ రాజు నీతో ఏకీభవించారు.రాజ కుమారులిద్దరూ ఎలా పరిపాలిస్తున్నదీ గమనించసాగాడు. అతడు తన  రెండో కొడుకును వారసుడిగా చేయదలిచాడు. అలా తన తరువాత అతడు రాజయ్యేందుకు వీలేర్పడుతుందను కున్నాడు. ఇది సోమరి రాకుమారుడికి కోపం తెప్పించింది. అతడు ఫిర్యాదు చెయ్యడం మొదలెట్టాడు.

రాజీవ్ రాజ్యం నాకే చెందాలి. లేదా రెండు భాగాలుగా విభజన చెయ్యాలి. నా తండ్రి ఓ తెలివి తక్కువ వాడు.

రేణుక తల్లి సోమరి రాకుమారుడి భార్య ఓ మంత్ర గత్తె. ఈ ఫిర్యాదులన్నీ విన్న ఆవిడ, తన భర్త రాజ్యం మొత్తం పొందడానికై తన మంత్ర శక్తులు వినియోగించాలను కొని నిర్ణయించుకొంది. ఈ విధంగా భర్తకు సహాయ పడాలనుకొంది.

సరోజ నా ప్రియమైన భర్త గారూ,నేను మీ సమస్యను పరిష్కరించగలను. మీ సహోదరుడి పై మంత్ర శక్తులు ప్రయోగించి ఆతడిని చేపగా మార్చగలను. ఆ తరువాత మనం అతడిని వదిలించుకోవచ్చు

రాజీవ్ ( ఆశ్చర్యం తో ) నువ్వా పని చేయగలవా ?

సరోజ అవుననుకో.

రాజీవ్ అద్భుతం. నీ ప్రణాళికేంటో చెప్పు.

| | |
|---|---|
| సరోజ | ( మోస పూరిత గొంతుతో ) నేనతన్ని మధ్యాహ్న భోజనానికి ఆహ్వానిస్తా. మీరు భోజనం చేశాక, అతన్ని సముద్రం వైపున్న బాల్కనీలోకి తీసుకొనిరా. నేను రాజభవనం పైన నిలబడి అతడి పై మంత్రం ప్రయోగిస్తా. అతడొక చేపగా మారగానే, నువ్వతన్ని నీటిలో పడెయ్యి. దానితో మనకు వాడి పీడా విరగడౌతుంది. |
| రాజీవ్ | ( సంతోషంగా ) నువ్వు చెప్పినట్లే చేస్తా. ఇక నువ్వు రాణివి, నేను రాజును కావచ్చు. |
| రేణుక తల్లి | అలా...ఆ తరువాత సోమరి రాకుమారుడు,తన సహోదరుడిని మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించాడు. |
| | ( ప్లేట్లు, గ్లాసులు తీసివేస్తున్న చప్పుడు ) |
| దయానంద్ | ఎంతో రుచికరమైన భోజనం పెట్టినందులకు ధన్యవాదాలు. సహోదరా..నువ్వు నన్ను మధ్యాహ్న భోజనానికి పిచినందుకు ఏంతో సంతోషిస్తున్నా. నేను నీతో ఓ  విషయం మాట్లాడుకుంటున్నా. |
| రాజీవ్ | ఏంటది ? |
| దయానంద్ | అది నువ్వు ఆలోచిస్తున్న విధానం గూర్చి భవిష్యత్తు గూర్చి నువ్వు కొద్ది దూరమే ఆలోచిస్తున్నావు. కాని భవిష్యత్తు గూర్చి సుదూరంగా ఆలోచిస్తే... |
| రాజీవ్ | ( అడ్డుపడుతూ )ఓహ్...నువ్వు దూరం చూడటం గూర్చి మాట్లాడుతున్నావా. బాల్కనీ నుండి దృశ్యం అద్భుతంగా కనిపిస్తుంది. దాన్ని నీకు చూపించనీయ్. |
| రేణుక తల్లి | వారు సముద్రం వైపు ఉన్న బాల్కనీ లోకి వెళ్లారు.అది సూర్యాస్తమయ సమయం. ఆ దృశ్యం ఎంతో అద్భుతంగా ఉంది. |
| దయానంద్ | అదెంతో అందంగా ఉంది కదా సహోదరా ? మనం దాన్ని సంరక్షించాలని అనిపించడం లేదా ? |

| | |
|---|---|
| రాజీవ్ | నీ భోధనలన్నీ భరించలేనట్టుగా ఉంటాయి. నన్నెప్పుడూ చీవాట్లు పెడుతుంటావు. ( తన భార్య పై అరుస్తాడు ) నీ మంత్రం ప్రయోగించు భార్యామణీ. ఇక మనమీ అవివేకిని వదిలించుకొందాం. |
| రేణుక తల్లి | రాజభవనం పైన ఎదురుచూస్తున్న అతడి భార్య దయానంద్ ను చూడగానే మంత్రం వేసి అతడిని చేపగా మార్చివేసింది. ఆ వెంటనే సోమరి రాకుమారుడు తన సహోదరుడిని సముద్రంలో పడేసాడు. |
| రేణుక | అయ్యో...అక్కడేమైనా రాళ్లుండెనా ? |
| రేణుక తల్లి | లేవు.లేవు. అక్కడ రాళ్ళేం లేవు. |
| రేణుక | అంటే అతడు బ్రతికాడన్న మాట. |
| రేణుక తల్లి | అవును |
| | ( రేణుక సంతోషంతో అరుస్తుంది ) |
| రేణుక తల్లి | ఎక్కువ సంతోష పడకు ఎందుకంటే ఆ రాకుమారుడు భద్రంగా లేడు. నీటిలోకి చేరాడు. కాని తన సహోదరుడి భూముల్లో చేపగా ఉండటం క్షేమదాయకం కాదని తెలుసు. అందువల్ల అలా నీళ్ళ లోపల ఈదుతూ, ఈదుతూ వెళ్తూ ఇంతవరకు ఏ మనిషి చూడని ప్రదేశాలు చూస్తూ, మడ అడవులతో నిండిన మరో రాజ్యానికి చేరాడు. |
| రేణుక | ఏ రాజ్యం ? |
| రేణుక తల్లి | అయ్యో. ఇన్ని ప్రశ్నలా ? |
| రేణుక | ఆ చెప్పు. |
| రేణుక తల్లి | ఓకే ( విరామం ) ఏ ప్రదేశం లో విశాలమైన మడ అడవులున్నాయి ? |
| రేణుక | సుందర్ బన్స్. అక్కడ ప్రపంచంలో అతి పెద్ద మడ అడవులున్నాయి. అవి ఇండియాకు ఈశాన్య తీర ప్రాంతంలో ఉన్నాయి. కొన్ని భాగాలు బంగ్లాదేశ్ లో ఉన్నాయి. |
| రేణుక తల్లి | అదే... ఆ రాకుమారుడు అక్కడికే వెళ్ళాడు. |
| రేణుక | ఓహ్...అమ్మా అది సాధ్యం కాదు. నువ్వు గుజరాత్ నుండి సుందర్ బన్స్ కు ఈదలేవు. అవి దేశానికి ఎదురు ప్రక్కల్లో ఉన్నాయి. |

| | |
|---|---|
| రేణుక తల్లి | కథ ఎవరు చెబుతున్నారు ? నువ్వా లేక నేనా ? |
| రేణుక | నువ్వే...నువ్వే...సారీ...సారీ.. చెప్పమ్మా |
| రేణుక తల్లి | కాబట్టి అతడు సుదూరంగా ఉన్న ఆ రాజ్యానికి ఈదుతూ వెళ్ళాడు. ఇక తాను భద్రంగానే ఉన్నానని, సేద తీరుదామనుకునేంతలో, అతడు ఓ మత్స్య కారునికి చిక్కాడు. |
| మత్స్య కారుడు | ( ఫిర్యాదు చేస్తూ ) ఈ చిన్న చేపను చూడు. ఇవి రోజు రోజుకూ చిన్న వై పోతున్నాయి. |
| దయానంద్ | అయితే నన్నెందుకు పట్టుకున్నావు మత్స్యకారుడా ? |
| మత్స్యకారుడు | ( బిత్తరపోయి ) ఓహ్...అయితే నువ్వు మాట్లాడే చేపవన్న మాట ? |
| దయానంద్ | అవును. దయచేసి నన్ను వెళ్ళిపోనీ. నేను చిన్నగా ఉన్నానని నీకు నువ్వే అన్నావ్ నా బదులుగా నువ్వో పెద్ద చేపను పట్టుకోవచ్చుగా ? |
| మత్స్యకారుడు | ఇక్కడ పెద్దవైన, రుచికరమైన చేపలు దొరికేవి. మా కమ్యూనిటీ ఒక్కటే. ఇక్కడుండేది. ఇతరుల కీ  విషయం తెలిశాక, తొందరలోనే ఎక్కడెక్కడి నుండో చాలా మంది వచ్చి చేపలు పట్టడం ప్రారంభించారు. |
| దయానంద్ | అయితే తగినన్ని చేపలు పడటం లేదన్న మాట ? |
| మత్స్య కారుడు | సమస్య అది కాదు. ఎంతో పెద్దపడవలు, పెద్దవైన వలలతో, చేపలు చిన్నవిగా ఉన్నాయా లేక పెద్దవా, పూర్తిగా పెరిగినవా లేక పిల్లలా అన్నది చూడకుండా పట్టసాగారు. వాళ్ళు వెంట వెంటనే తిరిగి రావడంతో, చేపలు పెద్దవి కావడానికి సమయం చిక్కేది కాదు. అవి చిన్నవిగా ఉన్నప్పుడే పట్టేశారు. సంతానోత్పత్తి కీ వీలుండేది కాదు. ఫలితంగా చేపలు అతి తక్కువగా లభించేవి. |
| దయానంద్ | అందువల్ల నువ్వు నాలాంటి చిన్న చేపలను పడుతున్నావన్న మాట. |
| మత్స్య కారుడు | కాదు. నేను ధవంతులతో పోటీ పడలేకపోతున్నా. నేను పడవను మరియు వలను అమ్మేసి, ఆ పెద్ద పడవలపై కూలీకి పనిచేస్తున్నా. వారు చెప్పింది చేయటం తప్పిస్తే మరేం చేసే వీలులేదు. |
| దయానంద్ | నాతో నువ్వేం చేస్తావ్ ? నన్నొదిలేయ్. నిన్ను అభ్యర్థిస్తున్నా. |

మత్స్యకారుడు		ఓ చిన్ని చేపా, నేనలా చేయలేను. ఇంట్లో నా కుటుంబం పోరాటం చేస్తోంది. నువ్వు చిన్న గా ఉన్నా, ఎంతో అందంగా ఉన్నావ్. బహుశా రాణి గారు తన చెరువులో నువ్వుండ డాన్ని ఇష్టపడతారని నాకనిపిస్తోంది. అందుకు ఆవిడ నాకు బహుమతి కూడా ఇవ్వొచ్చు.

రేణుక తల్లి		అలా మత్స్యకారుడు తాను పట్టుకున్న అందమైన చేపను రాణి గారి వద్దకు తీసుకెళ్ళాడు. ఆ అందమైన చేపను చూసి రాణి గారు ఏంతో సంతోషించింది. అదంటే ఎంతో ఇష్టపడ సాగింది. అతన్ని ఒక పాత్రలో ఉంచి, అతడికి ఉడికించిన అన్నం ఆహారంగా అందించింది. నిజంగా అతడో రాజకుమారుడని తెలియకున్నా, అతడిని, 'చేప రాకుమారా' అని పిలవడం మొదలెట్టింది. ఒక రాజు ఆవిడ తన గదిలో ఉన్నప్పుడు, అతడెంతో అసౌకర్యంగా ఉన్నట్లు గమనించింది.

రాణి		ఓ నా చేప రాకుమారా నీకేమైంది ? బాగానే ఉందా ?

దయానంద్		నాకీ పాత్ర చాలా చిన్నదిగా ఉంది నా రాణీ

రాణి		ఏంటీ ! నువ్వు మాట్లాడగలవా ?

దయానంద్		అవును నేను మాట్లాడగలను.

రాణి		అయితే నువ్విప్పటి దాకా ఎందుకేమీ అనలేదు ?

దయానంద్		నువ్వు నన్నేమైనా చేస్తావని భయపడ్డా.

రాణి		ఓ నా చేప రాకుమారా. నేను నీకేప్పటికీ హాని చేయను. కాని నువ్వెలా మాట్లాడ గలవు ? నువ్వెక్కడి నుండి వచ్చావ్ ?

రేణుక తల్లి		రాణి, చేప రాకుమారుడిని ఓ పెద్ద చెరువులోకి మార్చింది. అప్పుడు ఆ రాకుమారుడు తన కథ చెప్పడం ప్రారంభించాడు.

దయానంద్		నేను చాలా దూరపు దేశం నుండి వచ్చాను. నేను ఇక్కడికి చేరడానికి భారత దేశ తీరమంతా ఈదాను.

రాణి		నువ్విక్కడికి చేరే దారిలో ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు చూసి ఉంటావు.

| | |
|---|---|
| దయానంద్ | అవును నేను కొంకణ్, మలబార్ తీరాల వెంట అరేబియా సముద్రాన్ని లక్ష్య ద్వీపాలను దాటే దాకా ఈదాను. ఆ తరువాత భారతదేశ దక్షిణ కొన తమిళనాడులో కన్యాకుమారి మరియు గల్ఫ్ ఆఫ్ మన్నార్ ను దాటాను. తరువాత బంగాళాఖాతం తీరాన్ని అనుసరిస్తూ మీ రాజ్యం చేరాను. నీటి లోపల....ప్రపంచంలోని ఏ ప్రాంతం లోనూ కనిపించని మొక్కలు మరియు జంతువులను చూసాను. చేపలు, సముద్ర సర్పాలతో కూడిన కోరల్ క్షేత్రాలు కనిపించాయి. టర్టిళ్ళు,డ్యూగాంగ్ లు, సముద్రం అడుగున ఉన్న సముద్ర గడ్డి ప్రాంతాలు, పుష్కలంగా ఉన్న సముద్ర కలుపు మొక్కలు చూశాను. అదెంతో వైవిధ్యం గల అందమైన రాజ్యం. |
| రాణి | అదొక స్వర్గమై ఉంటుందనిపిస్తోంది. |
| దయానంద్ | నేను మరో వైపు ఏం చేసానో నీకు చెప్పకపోవడం వల్ల నీకలా అనిపిస్తోంది. నేను ఈదుతున్న క్రమంలో ఎన్నో ఆందోళనకర దృశ్యాలను చూసాను. ప్రజలు సముద్రంలో వ్యర్థాలు, చెత్తను పారవేయడం గమనించా. పెద్ద పెద్ద డ్రమ్ముల నుండి నల్లని విషపూరిత ద్రవాలు, రసాయనాలను స్వచ్ఛమైన నీటిలోకి వదలడం చూసా. నా చుట్టూతా సముద్ర మొక్కలు మరియు జంతువులూ చనిపోవడం గమనించా. |
| రాణి | నా రాజ్యంలో అలా జరగదు. |
| దయానంద్ | అది కొంత వరకే నిజం రాణి గారూ. ఇతర ప్రాంతాలతో పోల్చితే కొంత మెరుగ్గానే ఉంది. అయితే ఇక్కడా కొన్ని లోపాలున్నాయి. |
| రాణి | మీరెంతో గౌరవంగా మాట్లాడుతున్నారు. మీ మాటలను బట్టి మీరొక రాజ కుటుంబీకులై ఉండవచ్చనిపిస్తోంది. ఒక నిజమైన చేప రాకుమారా. |

దయానంద్ మీరు నిజం చెప్పారు. నాదొక విషాద గాధ. నేనొక మానవ రాకుమారుడిగా ఉండేవాడిని. నా తండ్రికి నన్ను మా రాజ్యానికి రాజును చేయాలని ఉండేది. ఇది మా సహోదరుడికి కోపం తెప్పించింది. దానితో అతడు మంత్ర శక్తిని ప్రయోగించి నన్ను చేపగా మార్చాడు.

రాణి ( ఆకస్మికంగా నవ్వుతూ ) ఆ మంత్రం నాక్కూడా తెలుసు. నేను కూడా ఓ మాంత్రికురాలినే.

దయానంద్ నిజంగానా ? ప్లీజ్...నా రాణీ. నన్ను తిరిగి మానవుడిగా మార్చెయ్యి. నువ్వేదడిగితే అది చేస్తా.

రాణి మీరు ఇంతదాకా చెప్పిన ఆ అద్భుత దృశ్యాలన్నీ నన్ను తీసుకెళ్ళి చూపిస్తానంటే మిమ్మల్ని తిరిగి మీ నిజ స్వరూపంలోకి మారుస్తా.

దయానంద్ తప్పకుండా.

రాణి తల్లి రాణి తనకు తానె ఓ చేపగా మారి, చేప రాకుమారుడి తో కలిసి భారతదేశ తీర ప్రాంతాలన్నీ అన్వేషించింది.

దయానంద్ మొదట మీకు మడీ ఫ్లాట్స్ చూపెట్టనీండి మహారాణీ.

రాణి ఓహ్. అవేంటి ?

దయానంద్ మడీ ఫ్లాట్స్ అనేవి భారతదేశంలో సాధారంగా కనిపించే తీరాలు. ఏళ్ళ తరబడి సముద్ర అలల ఆటుపోట్ల వల్ల  ఏర్పడతాయి. అలలు నేలను అదే పనిగా కడిగి, బురదను వదులుతాయి. ఈ బురద ప్రాంతాలు నీటితో కప్పబడి ఉండటం వల్ల అవి మెత్తగా ఉంటాయి.

రాణి ఆ ఎండ్ర కాయను చూడు.

దయానంద్ అవును. ఇక్కడ ఎన్నో ఎండ్ర కాయలున్నాయి. మనం ఇక్కడి కెందుకు వచ్చామో, అవీ ఆ కారణంగానే ఇక్కడికి వచ్చాయి. తినడానికి ఇక్కడ ఎన్నో రుచికరమైన పదార్ధాలున్నాయి.

( ఒక పక్షి ధ్వని )

రాణి అదేంటి ?

| | |
|---|---|
| దయానంద్ | ( ఒక హెచ్చరికలాగా ) దురదృష్టవశాత్తూ, చేపలు, ఎండ్రకాయలు ఈ ప్రాంతాలను ఇష్ట పడ్డట్టుగానే, పక్షులూ ఎంతో ఇష్టపడతాయి. మనం పరుగెత్తడం మంచిది....లేకపోతె మనం ఎవరికో డిన్నర్రై పోవచ్చు. |
| రాణి | ఈ రకమైన పక్షులను నేనెన్నడూ చూడలేదు. |
| దయానంద్ | బహుశా అవి వలస పక్షులై ఉంటాయి.ఋతువుల మార్పును బట్టి అవి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్తుంటాయి.అటువంటి వలస పక్షులకు మడ్ ఫ్లాట్స్ ఎంతో ముఖ్యమైనది. వాటి సుదూర ప్రయాణాల్లో, ఆహారం కోసం ఈ ప్రాంతాల్లో ఆగుతాయి. |
| రాణి | ( భయపడుతూ ) అవెంతో పొడవైన కాళ్ళు, ముక్కులను కలిగి ఉన్నాయి. అవి మనల్ని ఏ నిమిషంలో నైనా పొడవచ్చు. మనం భద్రమైన మరో ప్రదేశానికి వెళ్దాం పదండి. |
| దయానంద్ | సముద్ర గడ్డి ప్రాంతాలు భద్రమైనవి. అక్కడి కెళ్దాం రండి. |
| రాణి | ఇది నిజంగా భద్రమైన ప్రదేశం లా కన్పిస్తోంది. దాన్ని చూడండి. ( ఆమె ఎక్కడో దూరంలో ఏదో చూస్తున్నట్టు ) |
| దయానంద్ | అవును. అవి సీ టర్టిళ్ళు. అవి నేలపై ఏంటో నెమ్మదిగా, తికమకగా కదులుతుంటాయి. నీళ్ళలో అవెంతో తొందరగా ఈదుతున్నాయి. అవెంతో అందంగా లేవూ ? |
| రాణి | చూడాల్సిన ఆసక్తికర ప్రదేశాలు ఇంకా ఉన్నాయా ? |
| దయానంద్ | మంచిది. నువ్వింకా రాళ్ళతో కూడిన తీరాలను చూడలేదు. కాని అవి చాలా దూరంలో ఉన్నాయి. వాటి గుండా ఈదితే స్పంజికలు, సీ అనిమాన్లు చూడవచ్చు. అవి మరో గ్రహం పై ఈదినట్లుంటుంది |
| రాణి | దగ్గర్లో ఏమైనా ఉన్నాయా ? |
| దయానంద్ | ఖచ్చితంగా ఉన్నాయని భావిస్తా.కాని నిన్ను మొదట బీచ్ కు తీసుకెళ్ళనీ. |
| రాణి | దానర్ధమేంటీ ? |
| దయానంద్ | వాటిని నువ్వెప్పుడూ చేప దృష్టి లో చూడలేదనుకుంటా ? |

రాణి బాలికగా ఉన్నప్పుడు నేనో నిర్ణీత బీచ్ కు వెళ్ళేదాన్ని. కాని అదెన్ని రోజుల క్రితం సంగతో. నేనిప్పుడు మళ్ళీ చూడాలనుకుంటున్నా.

దయానంద్ అయితే మన మనక్కడికి వెళ్దాం పద.

రాణి నేను దారి చూపెడతా పద.

( విరామం తీరాన్ని తాకుతున్న మృదువైన అలల చప్పుడు )

రాణి ( దిగ్భ్రమ చెంది ) ఓహ్. నో.ఇక్కడేం జరిగింది ? నా బీచెక్కడికి పోయింది ? అది దాదాపు అదృశ్యమై పోయింది.

దయానంద్ అదెంత విచారకరం రాణి గారూ.

రాణి ఇక్కడెంతో అందమైన బీచ్ ఉండేది. ఎంతో పొడవైనది. ఇసుకతో నిండినది. నేనిక్కడ మైళ్ళ దూరం స్ట్రెచ్ చేసేదాన్ని ప్రజలు ఇక్కడికొచ్చి ఆటలాడేవారు. పడవలను నీట్లోకి నెడుతున్న, వలలను రీలింగ్ చేస్తున్న మత్స్య కారులు ఉండేవారు. ఇప్పుడెంత చిన్నగా, బంజరుగా అయిపోయింది. ఏం జరిగింది ?

దయానంద్ ( విచారంతో ) అనేక సంవత్సరాలుగా, కొద్ది కొద్దిగా కోతకు గురై యుండవచ్చు. సముద్రం తీర భాగాలను తనలో కలిపేసుకుంటుంది. ఇలా ఎన్నో ప్రదేశాల్లో జరుగుతోంది. నువ్వక్కడున్న పెద్ద రంధ్రాన్ని చూశావా ?

రాణి అవును. అదెక్కడెలా అయ్యిందని ఆశ్చర్య పడుతున్నా.

దయానంద్ దాన్ని సాండ్ మైసర్లు త్రవ్వారు వాళ్ళు పెద్ద పెద్ద యంత్రాలు తెచ్చి ఇసుకను తీసుకొని వెళ్తారు. వారు ఇలాంటి రంధ్రాలు ఎన్నో చేస్తారు. ఫలితంగా కోత మరింతగా పెరుగుతోంది.

రాణి ( కోపంతో ) నేను దాన్ని అంతం చేస్తా. ఎంత ఘోరం

దయానంద్ ఇది మీకు కోపం తెప్పిస్తే, నేను మీరు చూపించాల్సినవి ఎన్నో ఉన్నాయి.

రాణి దీని కన్నా ఘోరమైన పరిస్థితులున్నాయా ?

దయానంద్ నాతో ఈదుతూ రండి. మానవులు తమకు తామే విషం పెట్టుకుంటున్న ఓ ప్రదేశం చూపిస్తా. ఇది ప్రత్యక్షంగా కాదు కాని, పరోక్షంగా అనుకోండి.

రాణి ( అసహ్య ధ్వని ) ఉహ్ ! అదేం వాసన ?

దయానంద్ అదొక తోళ్ళ పరిశ్రమనో లేదా అలాంటిదే ఏదో అయి ఉంటుంది. చూడండి ఈ పెద్ద గొట్టం ద్వారా వ్యర్థ రసాయనాలన్నీ సముద్రంలోకి ఎలా వదులుతున్నారో

రాణి ఓహ్...నో..స్థానిక చేపలన్నీ విష ప్రభావానికి గురౌతున్నాయనుకుంటా ?

దయానంద్ కేవలం చేపలే కాదు. ఒకసారి ఈ మురికి వ్యర్థాలు నీళ్ళలోకి చేరాక అక్కడి మొక్కలను ప్రభావితం చేస్తుంది. ఈ మొక్కలను చిన్న చేపలు తింటాయి. చిన్న చేపలను పెద్ద చేపలు తింటాయి. ఇలా వాటి శరీరంలో అధిక పరిమాణంలో విషం కేంద్రీకృతమౌతుంది. ఆ తరువాత మత్స్య కారులు పెద్ద చేపలను పట్టి వాటిని తింటారు.

రాణి ఏం జరుగుతోందో వారికి తెలియడం లేదా ?

దయానంద్ మత్స్య కారులకు ఒక్కోసారి తెలుస్తుంది. కాని వారు ఫ్యాక్టరీల ను మూసి వేయించ లేరుగా.

రాణి ( విచారంతో ) ఇది నా గుండెను పిండేస్తోంది.

( విరామం )

రాణి నాకు అనేక ప్రదేశాలు చూపించినందులకు ధన్యవాదాలు చేప రాకుమారా. నా రాజ్యమంతా బాగుందనుకున్నా.కాని జీవాన్ని చేప దృష్టి లో చూడటం వల్ల ఎన్నో విషయాలు తెలిశాయి. నువ్వు నాకు ఎంతో అందాన్నీ, విషాదాన్నీ చూపావు. అందాన్ని పెంచడానికి, విషాదాన్ని తగ్గించడానికి కృషి చేస్తా. దానికి బదులుగా నిన్ను తిరిగి సాధారణ స్థితి లోకి తెస్తా.

దయానంద్ ఓహ్..నేను నా నిజరూపం లోకి వచ్చా. ధన్యవాదాలు రాణి గారూ. మీ దీవెనలతో నేను మా రాజ్యానికి తిరిగి వెళ్ళి, మా సహోదరుడు చేసిన మోసానికి ప్రతీకారం తీర్చుకొంటా.

రాణి నువ్వు మీ సహోదరుడి పై ప్రతీకారం తీర్చుకోవడానికి వెళ్తానంటే నా దగ్గరో ఐడియా ఉంది.

| | |
|---|---|
| రేణుక తల్లి | రాణి అతడి చెవిలో ఏదో గుసగుస గా చెప్పింది. దానితో అతడి ముఖమంతా నవ్వుతో నిండిపోయింది. ఆవిడ చేసిన సహాయానికి అతడు రాణికి ధన్యవాదాలు చెప్పి తన ఇంటికి బయలు దేరాడు. |
| రేణుక | అక్కడేం జరుగుతోంది ? |
| రేణుక తల్లి | రాజ్యం లో పరిస్థితులేం బాగాలేవు. తన కుమారుల్లో ఒకడిని కోల్పోయినందుకు రాజు గుండె బద్దలయ్యింది. అతడు దుఃఖం లో మునిగి పోగా సోమరి రాకుమారుడు రాజ్య పాలన చేపట్టాడు. |
| రేణుక | ఓహ్....నో .... |
| రేణుక తల్లి | ఎప్పటి లాగే అక్కడ దురాశ రాజ్య మేల సాగింది. అతడి రాజ్యంలో మడ అడవులు అదృశ్యమైపోసాగాయి. ఉప్పు నీటి కయ్యలు, చేపలు, రొయ్యల పెంపక భూములై పోయాయి. తిమింగలాలు, సొరచేపాలను ఆహారం, ఇందనంగా ఉపయోగించే తిమింగలాల కొవ్వు కోసం వేటాడి చంపసాగారు. |
| రేణుక | మంచి రాకుమారుడికి ఏంతో కోపం వచ్చి ఉండవచ్చు. |
| రేణుక తల్లి | ఓహ్...నువ్వు సరిగానే చెప్పావ్. ఇవన్నీ చూసి మంచి రాకుమారుడు షాక్ తిన్నాడు. అతడు నేరుగా తండ్రి రాజభవనానికి వెళ్ళాడు. అతడ్ని చూసి రాజు ఏంతో సంతోషించాడు. అతడు మొత్తం కధ నంతా వినిపించారు. ఇద్దరూ కలిసి సోమరి రాకుమారుడు, అతని భార్య ను ఎదుర్కొనేందుకు వెళ్ళారు. వారిని చూసి సోమరి రాకుమారుడు  షాక్ కు గురయ్యాడు. |
| రాజీవ్ | ఏంటి ? ఇదెలా సాధ్యమైంది ? |
| దయానంద్ | నన్నోదిలించు కున్నానని  అనుకున్నావ్. కాని నేను బ్రతికాను. ఇప్పుడు తిరిగొచ్చాను. సహోదరా. నేను వెళ్ళిపోయాక రాజ్యాన్ని నువ్వెంత గానో నాశనం చేశావ్. కాని ఇక ఇప్పుడదంతా ఆగిపోతుంది. |
| రాజీవ్ | ( సమర్ధించుకునే రీతిలో ) కానీ..నేనేం చేయలేదే. |

| | |
|---|---|
| దయానంద్ | ఖచ్చితంగా ..నువ్వేం చేయకుండా వెనక నిలబడి, ఇతరులు తమ కిష్టమైనది చేయనిచ్చావ్. నీ తప్పు తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. |
| రేణుక తల్లి | ఆ తరువాత నుంచి రాకుమారుడు రాణి తన చెవిలో గుసగుసగా చెప్పిన మంత్రాలు ఉచ్చరించి... సోమరి రాకుమారుడు, అతని భార్యను చేపలుగా మార్చేసాడు.ఇదీ....రాణి గారి ఐడియా. ఒక చేపగా మారి ఆవిడ ఎంతో జీవితాన్ని చూసింది. అర్ధం చేసుకుంది. అందువల్ల సోమరి రాకుమారుడు, అతడి భార్య ఇలాగైనా తాము చేసిన తప్పులను తెలుసుకొని, సముద్రాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తిస్తారని ఆశించింది. |
| రేణుక | ఓహ్....నో...కథ అప్పుడే అయిపోయిందా ? |
| రేణుక తల్లి | అవును. అంతం నీకెలా అనిపించింది ? |
| రేణుక | ఆ రాకుమారుడికి తగు విధంగానే జరిగింది. |
| రేణుక తల్లి | మరి నువ్వంత విచారంగా ఎందుకు ఉన్నావ్ ? |
| రేణుక | చేప రాకుమారుడు వర్ణించిన విధంగా ఇప్పటికీ జరుగుతోందా అని ఆలోచిస్తున్నా. కాలుష్యం, జంతువులూ చనిపోవడం మొదలైన వన్నీ కూడా కొనసాగుతున్నాయా ! |
| రేణుక తల్లి | విచారంగా, అవును |
| రేణుక | మన తీరాలను రక్షించడానికి ఎవరైనా ఏమైనా చేస్తున్నారా అమ్మా ? |
| రేణుక తల్లి | ఎన్నో బృందాలు ఎదో ఇకటి చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రభుత్వ పరంగా సముద్రాల సంరక్షణ ఒక ధ్యేయంగా ప్రకటించబడింది. సముద్రాల్లో కాలుష్యం తగ్గించడం, మితిమీరి చేపలు పట్టడంతో పాటు మరెన్నో అంశాల పై దృష్టి పెట్టారు. |
| రేణుక | వారి ప్రణాళికేంటి? |
| రేణుక తల్లి | నాకు తెలియదు రేణుకా. అదొక పెద్ద సవాల్ |
| రేణుక | ప్రజలు చేపలు పట్టకుండా చూడొచ్చు కదా ? |

| | |
|---|---|
| రేణుక తల్లి | ఓహ్.నో. అదెంత భయంకరం. మిలియన్ కన్నా ఎక్కువ తీర ప్రాంత ప్రజలు చేపలు పట్టడాన్ని జీవనోపాధిగా కలిగి ఉన్నారు. అందువల్ల వాళ్ళా పని చేయలేరు. |
| రేణుక | కాని చేపల సంగతేమిటి ? |
| రేణుక తల్లి | అది సమస్య లో ఓ భాగం. గత యాభై ఏళ్ళుగా భారతదేశ మత్స్య ఉత్పత్తి ఎనిమిది రెట్లు పెరిగింది. చేపల మార్కెట్ పెద్ద ఎత్తున విస్తరిస్తోంది. మరిన్ని చేపలను పట్టాలని ఒత్తడి ఏర్పడుతోంది. అయితే డిమాండ్ కు తగ్గట్టుగా చేపల జనాభా పెరగడం లేదు. |
| రేణుక | మనం చేపలను ఇలాగే పడుతుంటే ఏం జరుగుతుందమ్మా ? |
| రేణుక తల్లి | చేపల జనాభా తగ్గిపోతే పరిస్థితులెంతో వినాశకరంగా ఉంటాయి. ఎన్నో జీవితాలు నాశనమై పోతాయి. |
| రేణుక | కాబట్టి మనం సముద్రాన్ని రక్షించాలి. కేవలం సముద్ర మనే కాదు...అది మనకెంతో మంచి చేస్తుంది కాబట్టి. |
| రేణుక తల్లి | ముమ్మాటికీ. |
| రేణుక | ఈ విషయం చాలా మందికి తెలిస్తే బాగుంటుంది కదా అమ్మా. |
| రేణుక తల్లి | రోజు రోజుకూ చాలా మంది ప్రజల్లో ఈ విషయమై అవగాహన పెరుగుతోంది. 'సస్టైనబుల్' అంటే అదే అన్న మాట. అంటే దానర్ధం మనం ఆ రీతిలో పనిచేస్తే భవిష్యత్తు లో సైతం పనిచేయగలమన్న మాట. మన జీవితం ఎలా ఉండాలంటే, మన పిల్లలు మరియు మనమలు అదే రీతిలో జీవించ వీలుండేట్లు చూడటమన్న మాట. మనం పర్యావరణానికి నష్టం కలిగించడ మంటే, మనం మనకు ఇప్పటికి, భవిష్యత్తు కు నష్టం కలిగించడమే. |
| రేణుక | కాబట్టి చేపలు మరియు సముద్రాన్ని రక్షించడానికి నువ్వేమైనా చేస్తున్నావంటే, నాకూ మేలు చేసినట్లే. |
| రేణుక తల్లి | అవును కదా. నేనిప్పుడు చేసేదంతా నీ కోసమే కదా ! |
| రేణుక | గ్రేట్. నువ్వు నాకు మరో కథ చెప్ప రాదూ ! |

| | |
|---|---|
| రేణుక తల్లి | లేదు. నువ్విప్పుడు నిద్రపోవాలి. నువ్వలా ప్రమాణం చేశావ్. |
| రేణుక | ఓహ్.నో ( విరామం ) . మంచిది. గుడ్ నైట్ అమ్మా. |
| రేణుక తల్లి | గుడ్ నైట్ రేణుకా. మనం మరింత అందమైన ప్రపంచంలో మేల్కొంటామని ఆశిస్తున్నా. |

★★★★★★★★★★★★★★★★★★★★

ప్రశ్నలు – జవాబులు

1. ప్ర భారతదేశంలో ఏ రాష్టం పొడవైన తీర ప్రాంతాన్ని కలిగి ఉంది ?

   జ గుజరాత్

2. ప్ర సుందర్ బన్స్ మడ అడవులు ఏయే దేశాల్లో విస్తరించి ఉన్నాయి ?

   జ భారతదేశం మరియు బంగ్లాదేశ్.